ఆ విషయం అప్పుడే తెలిసినట్లు రాంనాథ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.

సరిగ్గా ఆ సమయంలో—

మీటింగ్ జరుగుతున్న ప్రదేశంలోకి ప్రవేశించింది అర్చన.

ఆమె ప్రక్కనే బెరుగ్గా చూస్తూ మెల్లిగా నడుస్తూ వచ్చింది నివేదిత.

◎ ◎ ◎ ◎ ◎ ◎

రాంనాథ్ విడుదల అయిన చాలా రోజుల తర్వాత—

ఓ రోజు ఉదయం—

ఓ పెద్ద కంపెనీకి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా అప్పాయింట్ అయిన రాంనాథ్ డ్యూటీకి వెళ్ళబోతుండగా బెడ్ రూంలోకి వినపడింది అర్చన అరుపు.

లోపలకు పరిగెత్తిన రాంనాథ్‌కు అర్చన చేతుల్లో కనపడింది టెడ్డీబేర్ బొమ్మ.

బొమ్మ అడుగు భాగం విడివడడంతో చెల్లాచెదురుగా పడిన డైమండ్స్‌ను అర్చన ఏరుతోంది.

నివేదిత ఆమెకు సహాయం చేస్తోంది.

కాంతులు విరజిమ్ముతున్న డైమండ్స్ వంక రాంనాథ్ ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు.

(అయిపోయింది)

---

# సూట్‌వాలా




సి.పి. ప్రభాకరరావు

సూటుబూటుతో టిప్‌టాప్‌గా బస్ ఎక్కాడు ఓ పెద్దమనిషి. వెంటనే సీట్ ఖాళీచేసి ఇచ్చేశాడు సద్గుణరావు. బస్ ఎంతో కిక్కిరిసి వుంది. పాపం అట్లాగే నిలబడ్డాడు సద్గుణరావు.

'సూటువాలా సీటు సరిగ్గా ఆడవాళ్ళ వెనక వచ్చింది.

ఎదురుగా ఆడవాళ్ళ సీటులో ఒక లావుపాటి స్త్రీ నాలుగు పేటల గొలుసు, రవ్వల నెక్లేసు వేసుకొని వుంది. చేతినిండా గాజులు, మంచి ధనవంతురాలని అర్థమవుతోంది. ఆవిడ కునుకుపాట్లు పడ్తోంది పాపం.

బస్ కదిలింది. రోడ్డుపై మిట్టపల్లాలని లెక్కచెయ్యకుండా మాంచి స్పీడ్‌గా నడిపేస్తున్నాడు డ్రైవరు. ఇంతే పాసింజర్ బళ్ళని ఎక్స్‌ప్రెస్ బళ్ళల్లా, ఎక్స్‌ప్రెస్ బళ్ళని పాసింజర్లలా నడుపుతారు మన డ్రైవర్లు, ఇది మామూలే ఎవరో ప్రయాణీకుడు వాపోయాడు.

ఇంతలో బస్ ఓ గోతిలోకి జారుకొంది. సడన్‌గా బ్రేక్ వేశాడు డ్రైవరు. ప్రయాణీకులందరూ ఒకరిపై ఒకరు పడ్డారు. అంతా గందరగోళం గొడవా, ఆహాకారాలూ పెట్టారు. కాసేపటికి కాస్త గొడవ సద్దుమణిగింది.

ఆ సమయంలో...

లావుపాటి మహాలక్ష్మి లబోదిబో మని గట్టిగా గోల పెట్టింది. 'ఏమయ్యింది, ఏమయ్యింది' అని అంతా అడిగారు కంగారుగా 'నా నెక్లేస్, గొలుసు ఎవరో లాగేసారు. బస్ ఆపండి' అంటూ బోరున ఏడ్వసాగింది ఆవిడ పాపం.

ప్రయాణీకులంతా బస్ ఆపించి అంతా వెతికారు. కిందా మీదా మొత్తం వెతికినా ఆ వస్తువులు దొరకలేదు. అప్పుడు గ్రహించారు. అంతా వస్తువులే కాదు, ఇందాకటి 'సూట్‌వాలా' కూడా మాయం అయ్యాడని!

చుట్టూ రోడ్డుపై వెదికారు. ప్చ్! ఎక్కడా కనుచూపు మేరలో సూటువాలా పత్తా కనబడలేదు. బస్ మళ్ళీ బయలుదేరింది నీరసంగా! 'ఎంతమోసం' అనుకొన్నాడు సద్గుణరావు. ఎంతో గొప్పవాడనుకొన్నవాడు దొంగ నెధవా?' ఆశ్చర్యపోయాడు సద్గుణరావు. వేషం చూసి మోసపోకూడదు.' అనుకొన్నాడు పల్లెనించి పట్నం వచ్చిన సద్గుణరావు. అతనికో జీవిత సత్యం తెలిసింది.


## రూ. 1,50,000 విలువైన బహుమతులు పొందండి!
(ఎంట్రీఫీజు లేదు)



| | | |
|---|---|---|
| 11 | 10 | 15 |
| 16 | 12 | 8 |
| 9 | 14 | 13 |

మొదటి బహుమతి: బజాజ్ స్కూటర్ లేదా వి.సి.ఆర్.

కన్సొలేషన్ బహుమతి: కలర్ టి.వి. (రూ: 800 లకే), లేదా జపాన్ మోడల్ నేషనల్ టూ ఇన్ వన్ (రూ: 500 లకే) వైజ్ లింక్ పథకంపై పొందండి.

ఇక్కడ ఇచ్చిన 9 గళ్ళను 9 నుండి 17 వరకూ సంఖ్యలను నిలువు కూడినా 39 వచ్చేట్లు నింపి 10 రోజులలోగా అందేట్లు పంపాలి. మొదట వచ్చిన 20 ఎంట్రీలకు ఫోటో కెమేరా ఉచితం.

| | | |
|---|---|---|
| | 11 | |
| | 13 | |
| | 15 | |

AIR LINKERS (W.L 42)
P.B. No. 4918, S.J.Encl, NEW DELHI: 110 029